# బీఆర్ఎస్‌కే జై కొడుతున్న జనం

- గ్రామాల్లో ఇంటింటి ప్రచారానికి స్పందన
- అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని గులాబీ శ్రేణుల ప్రచారం



మర్లులో ఎన్నికల ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ అనంతరెడ్డి



వెంకటాపూర్‌లో ఇంటింటి ప్రచారంలో మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్



చౌదర్‌పల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మహబూబ్‌నగర్ టౌన్, నవంబర్ 1: జిల్లా కేంద్రంలోని 20వ వార్డు మర్లులో బుధవారం వార్డు కౌన్సిలర్ అనంతరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, మహబూబ్‌నగర్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నారు. బీఆర్ఎస్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు మద్దతిచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 7వ వార్డులో కట్టారవికిషన్‌రెడ్డి ప్రచారం చేశారు. ఆయా వార్డుల్లో వార్డుల కౌన్సిలర్లు ప్రచారం నిర్వహిస్తున్నారు.

**మహ్మదాబాద్ మండలంలో..**

మహ్మదాబాద్, నవంబర్ 1: మండలం లోని నంచర్లలో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డికి అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతిచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బిక్షపతి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. బుధవారం ప్రచారం ప్రారంభించడంతో యువకులు, జనాలు ఎనలేని ఉత్సాహంతో ముందుకొచ్చి పార్టీ విజయానికి తమవంతు కృషిచేసి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డిని గెలుపించుకుంటామని స్వచ్ఛందంగా ముందుకొచ్చారని పేర్కొన్నారు. జనాల్లో వచ్చిన స్పందన చూస్తుంటే బీఆర్ఎస్ తెలంగాణలో హ్యాట్రిక్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**ధర్మాపూర్ యూత్ వింగ్ ఆధ్వర్యంలో..**

మండలం లోని ధర్మాపూర్‌లో యూత్‌వింగ్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఉమ్మడి మండల యువ నాయకులు జోగుకృష్ణ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాలన్నీ అభివృద్ధి పథంలో ముందుకెళ్లాయన్నారు. మరో సారి బీఆర్ఎస్‌ను ఆదరించి మహేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి, తిర్మల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సువర్ణ, రాజు, సాయి పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌కు ఓటేస్తే పథకాలన్నీ కనుమరుగు**

గండీడ్, నవంబర్ 1: కాంగ్రెస్ పార్టీ పలికే ప్రగల్భాలా మాటలు నమ్మి ఓటేస్తే పథకాలన్నింటినీ కనుమరుగు చేస్తారని జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ మాధవి పేర్కొన్నారు. మండలం లోని పగిడ్యాల్‌లో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పరిగిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డిని మరో సారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సర్పంచులు రాణి, వెంకట్‌రాంరెడ్డి, శ్రీనివాస్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, డైరెక్టర్ వెంకటయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెంట్యానాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కొనసాగుతున్న ప్రచారం**

పాలమూరు, నవంబర్ 1: మహబూబ్‌నగర్ రూరల్ మండలం లోని వెంకటాపూర్, కోడూర్, ఇప్పలపల్లి, ధర్మపూర్, చౌదర్‌పల్లి, జమిస్తాపూర్, బొక్కలోనిపల్లిలో బుధవారం బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరంగా సాగింది. నాయకులు ప్రజలకు మ్యానిఫెస్టో వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపివ్వడమే లక్ష్యంగా ప్రచారం చేస్తున్నారు. వెంకటాపూర్‌లో మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్ ప్రచారంలో పాల్గొని అభివృద్ధి పథకాలను గురించి వివరించారు.

## బీఆర్ఎస్‌లోకి ధర్మాపూర్ యువకులు

మహ్మదాబాద్, నవంబర్ 1: మండలంలోని ధర్మాపూర్‌కు చెందిన పలువురు యువకులు సర్పంచ్ వెంకటయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధి కేవలం బీఆర్ఎస్‌తో సాధ్యమవుతుందని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులమై బీఆర్ఎస్‌లో చేరేందుకు మొగ్గు చూపామన్నారు. ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి చురుకైన నాయకుడని పేదల పక్షాన నిలిచి సమస్యల పరిష్కారంలో నేనున్నానని అందరికీ అండగా నిలిచే నాయకుడుగా గుర్తింపు పొందారన్నారు. అలాంటి నాయకుడిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే గ్రామాలు అభివృద్ధి కావడమే కాకుండా పేదప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పార్టీలో చేరిన వారిలో రాములు, కుర్మయ్య, మైబు, గోవర్ధన్, చెన్నయ్య, హరి, శ్రీశైలం, శివ, హన్మంతు శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న ధర్మాపూర్ యువకులు

## ఒకటికి రెండుసార్లు పరిశీలించాలి

- కలెక్టర్ రవినాయక్
- రిటర్నింగ్ అధికారులకు సూచనలు, సలహాలు



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, నవంబర్ 1: శాసన సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను ప్రత్యేకంగా ఒకటికీ రెండుమార్లు పరిశీలించి దాఖలు చేయాలని కలెక్టర్ రవినాయక్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ రిటర్నింగ్ అధికారులతో మాట్లాడారు. పోస్టల్ బ్యాలెట్, ఎక్స్పెండేచర్ తదితర అంశాలపై పలు సూచనలు, సలహాలు చేశారు. నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అభ్యర్థులు, రాజకీయ పార్టీలు సమర్పించాల్సిన తప్పనిసరి ఫారాలు, తదితర అంశాలను వివరించారు. ఎన్నికల్లో అభ్యర్థులు చేసే వ్యయానికి సంబంధించిన రిజిస్టర్లు నిర్వహణ, క్రిమినల్ యాంటిసిడెంట్స్, సీ-1, సీ-2 ఫారాల ప్రచురణ, స్టార్ కాంపైనర్ ఈటీపీఎస్ తదితర అంశాలపై ఆర్వోలు, ఏఆర్వోల సందేహాలను నివృత్తి చేశారు. అంతకు ముందు కేంద్రం ఎన్నికల సంఘం అధికారులు వీసీలో కలెక్టర్‌కు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మోహన్‌రావు, దేవరకద్ర నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారి ఆర్డీవో అనిల్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జ్యోతి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ట్రైనింగ్ అధికారి రవీందర్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు తదితరులు ఉన్నారు.

**ఏర్పాట్లు పక్కాగా ఉండాలి**

నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఆరంభమవుతున్న సందర్భంగా రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో సకల ఏర్పాట్లు పక్కాగా ఉండాలని కలెక్టర్ రవినాయక్ అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి గదిలో నామినేషన్లు స్వీకరిచేందుకు ఏర్పాటు చేసిన, నామినేషన్లు వేసేందుకు వచ్చే అభ్యర్థుల కోసం చేసిన సౌకర్యాలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఆర్వో కార్యాలయ అవరణ మొత్తం శుభ్రంగా ఉంచుకోవడంతోపాటు బారికేడింగ్, టెంట్, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. అసిస్టెంట్ ఎక్స్‌పెండేచర్ అబ్జర్వర్ గదిని కలెక్టర్ పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం చేసిన ఏర్పాట్లు, ఇతర సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అర్బన్ తాసీల్దార్ నాగార్జున, డిప్యూటీ తాసీల్దార్ రాజగోపాల్, ఆర్ఐలు, తదితరులు ఉన్నారు.

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Edigi Kanakappa S/o Edigi Mogulappa, age 48 years, Occ: Business, R/o H.No.3-97, Edigi Geri, Kotakonda Vill., Narayanpet Mandal, Narayanpet Dist. **Applicant/Borrower,** Smt. E. Chandrakala W/o Edigi Kanakappa, age 40 years, Occ: Housewife, R/o H.No.3-97, Edigi Geri, Kotakonda Vil., Narayanpet Mandal, Narayanpet Dist. **Co-Borrower / Prop. Holder** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

***SCHEDULE OF THE PROPERTY***

Open residential plots No.258 admeasuring 200 Sq.Yrds., out of Sy.No.494/a/a & 494/a/C, situated at Amisthapur Village Shivara, Bhoothpur Mandal, Mahabubnagar Dist., which is bounded as under : **East:** Plot No.233, **West:** 30 Ft wide Road, **North:** Plot No.259, **South:** Plot No.257.

**MALLIKARJUN** B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

**HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERARAD**
**W.P. No. 21877 Of 2022**

Between:
N.V. kumari, Rep. by her GPA, Nerella Srinivas Rao
...Petitioner
AND
The State of Telangana, Rep. by its Principal Secretary, Revenue Department, Secretariat, Hyderabad & Others
...Respondents

To
M/s. Pavitra Metals, Rep. by its Proprietor, Y. Sudheer Reddy, S/o. George Reddy, Aged Major, Occ: Business, R/o. Kondurg Village & Mandal, Mahabubnagar District.

Please take notice that the petitioner herein has filed the above writ petition assailing the order passed by Special Tribunal, Warangal, and you are made as party i.e., 8th respondent, wherein the Hon'ble Court permitted to issue personal notice, accordingly notice was issued, but returned unserved, upon which an application for substitute service was filed in I.A.No.1 of 2023 in W.P.No.21877 of 2022, wherein the Hon'ble High Court was pleased to permit the service of notice through paper publication.

The W.P.No.21877 of 2022 is posted on 21.11.2023 for appearance of the 8th respondent. You are required to appear before the Hon'ble High Court of Telangana at Hyderabad on 21.11.2023 at about 10:30 AM either personally or through Advocate, failing which the matter would be decided ex-parte.

**(BY ORDER OF THE COURT)**
**Sd/- Y. ASHOK RAJ,** ADVOCATE
Milano Residency, H.No.5-9-22/1/16/2, Plot No.302, Flat No.102, Adarsh Nagar, Hyderabad -63 Cell - 98490 21906

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి. **Cont. 7799955358, 7799955357**
NT-MBNR

**BUSINESS OFFER**

★ ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**PLOT FOR SALE**

★ కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
*For Advertisement Enquiry*
*Please Contact...*
9182777641
9182777654
9182777794

**JAYAPRAKASH NARAYAN COLLEGE OF ENGINEERING**
Dharmapur, Mahabubnagar (ICET Code : JPNE) Web : www.jpnce.ac.in

**TSICET - 2023 - MBA & MCA SPOT ADMISSIONS ON 04-11-2023** will be conducted for the left over vacancies as per the guidelines of Convenor, TSICET - 2023 (Admns). Tuition Fee for MBA Rs.45,000/- and for MCA Rs. 27,000/- plus Admn & Univ. Fee Rs.5,500/-

**For further details Contact :8886680025/12**
Date:01-11-2023 **PRINCIPAL**

**VIVEKANANDA COLLEGE OF COMPUTER SCIENCES (VKSD)**
Approved by AICTE, Recognized by Govt. of T.S. Affiliated to Palamuru University
Shadnagar, Ranga Reddy (Dist) PIN: 509216.
Tel: 9866958815, 9866957188. Email : vksd.pu@gmail.com

**NOTIFICATION FOR ADMSSIONS INTO MBA SPOT ADMISSION AND CATEGORY " B " SEATS 2023-24**

Applications are available in the college office on all working days **from 9.00 AM to 5.00 PM** the last date for the submission of filled application is **04-11-2023** along with Original certificates **Tution fee is RS.30,000/-**

**Sd/- PRINCIPAL**